జాతీయ తెలుగు దినపత్రిక

WARANGAL EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

వరంగల్ మంగళవారం 26 మే 2026 సంపుటి : 16 సంచిక : 113 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35559

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# రోడ్డెక్కిన ధాన్యం రైతులు

## కాటారం-మంథని రహదారిపై రాస్తారోకో

## నెల రోజులుగా వడ్లు కొనడం లేదని ఆగ్రహం

## రోడ్డుపై ధాన్యం బస్తాలను తగలబెట్టి నిరసన

## రెండు గంటల పాటు కొనసాగిన ఆందోళన

కాటారం

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనడం లేదని అన్నదాతలు రోడ్డెక్కారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మార్కెట్ సమీప మంథని ప్రధాన రహదారిపై ధాన్యం బస్తాలతో రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వం, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధాన్యం బస్తాలను తగులబెట్టారు. పురుగు మందు డబ్బాలతో సుమారు 2 గంటలపాటు ఎండలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాటారానికి చెందిన పలువురు రైతులు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొస్తే నెల రోజులుగా కొనకుండా లారీలు, గన్నీ సంచులు లేవనే సాకుతో తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తమ సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ధాన్యం కొనకపోవడంతో రోజుల తరబడి కొనుగోలు కేం ద్రాల వద్దే పడిగాపులు పడుతున్నామని, పశువుల నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు ఇబ్బంది పడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడితే తీవ్రం గా నష్టపోతామన్నారు. తరు గు తీయకుండా వెంటనే ధా న్యం కొనుగోలు చేయాలని, లేకపోతే వెంట తెచ్చుకున్న పు రుగు మందు తాగి ఆత్మహత్య కు పాల్పడతామని హెచ్చరించారు. కలెక్టర్ వచ్చేంత వరకు ధర్నా విరమించేది లేదని రైతులు ఎండలో భీష్మించుకుని కూర్చున్నారు.

# నిబంధనలకు అనుగుణంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలి



ఈ నెల 28న బక్రీద్ పండుగ సందర్భంగా (స్టేట్ ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్, సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రుయాల్టీ టు అనిమల్స్) నిబంధనలకు అనుగుణంగా ఎలాంటి జంతు బలులు జరగకుండా ఉండేందుకు డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పశుసంవర్ధక శాఖ అధికారులు, హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధివిధానాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ - 48 ప్రకారం పశు జాతుల రక్షణ, వాటిని అభివృద్ధి చేయుట, జంతువుల వధించుట నిషేధమని అన్నారు. ఈ ఆర్టికల్ ప్రకారంగా ఆవులు, దూడలు, పాలిచ్చే పశువులు, పనిచేసే పశు వులను వధించడం నిషేధమని పేర్కొన్నారు. గోమాతను పరిరక్షించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని, చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయాలన్నారు.

# గర్భిణులు సరైన పోషకాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించాలి



గర్భిణీలు సరైన పోషకాహారం తీసుకునే విధంగా అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 25 నుండి 30వ తేదీ వరకు జరుగుతున్న మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని పోషణ మేళా, వంటల పోటీ, గర్భిణులకు రక్త పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లా మహిళా శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖలు సమన్వయంతో జరుగుతున్న ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



## న్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

## ప్రముఖులు, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2న జరుపుకొనే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై అధికారులు సంయుక్తంగా పనిచేయాల్సిందిగా సూచించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణలో భాగంగా కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, చెత్తాచెదారం లేకుండా పిచ్చి మొక్కలను తొలగించాలని

# సింగపూర్‌లో తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ అవకాశాలపై చర్చ..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజాజ్యోతి).**దసింగపూర్‌లోని ప్రముఖ ప్రభుత్వ విద్యాసంస్థ తేమశేక్ పాలిటెక్నిక్ ను వరంగల్ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్ రావు, మెదక్ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థిని ఎం. కిరణ్మయి, సింగపూర్‌లో స్థిరపడిన పరకాల వాసి స్వర్గం శ్రీనివాస్ తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని డిప్లొమా విద్యార్థులకు సింగపూర్‌లో ఇంటర్న్‌షిప్‌లు, ఉన్నత విద్య అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక విద్య, పరిశ్రమల అనుభవం, ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించే అవకాశాలపై కళాశాల ప్రతినిధులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఇంజినీరింగ్, ఐటీ, డిజైన్, అప్లైడ్ సైన్సెస్, ఏవియేషన్ వంటి విభాగాల్లో తెలంగాణ విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించే దిశగా పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ అంశాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, రాష్ట్ర విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లు మరియు ఉన్నత విద్య అవకాశాలు మరింత విస్తృతంగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రయత్నిస్తామని తెలిపారు. సింగపూర్ విద్యా విధానం, క్రమశిక్షణ, పరిశ్రమలతో అనుసంధానమైన శిక్షణా విధానం ఆదర్శప్రాయంగా ఉందని, తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని ఇ.వి. శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ చోరీ.




**మంగపేట, మే 25 ప్రజాజ్యోతి:** కమలాపురం గ్రామం కవ్వాలకుంట పరిధిలో పంట పొలాలలో ట్రాన్స్ఫార్మర్ లో గల కాపరు తీగన్ గుర్తు తెలియని వ్యక్తులు చోరి చేసిన ఘటన ఆదివారం రాత్రి జరిగింది. మంగపేట మండలం కమలాపురం లోని సాంబయ్య అనే రైతు పొలంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ లోని కాపరు వైరు గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం పొలం వద్దకు వెళ్ళగా ట్రాన్స్ఫార్మర్ కింద పడి ఉంది పరిశీలించగా ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైరును చోరీ చేసినట్లు గుర్తించారు. ఈ విషయంపై బాధ్యత రైతులు హేమ చలపతిరావు, కరెంటు మల్లయ్య, కదురు మల్లేష్, భూక్యా రాజు, గాజర్ల సంతోష్, పోలీసులకు ఫిర్యాదు చేశారు.ద

# ఆర్డీవో వెంకన్నను కలిసిన బీజేపీ నాయకులు..



**పరకాల, మే 25 (ప్రజాజ్యోతి)** పరకాల ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన డీఎస్ వెంకన్న ను భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పరకాల ఆర్డీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయ్ కుమార్ , ఆకుల లావణ్య శ్రీధర్ , పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం , నాయకులు కుంటమల్ల గణేష్ తదితర బీజేపీ ప్రముఖులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.

మున్సిపల్ చైర్ పర్సన్ బుర్ర కొమురయ్య గౌడ్.



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 25.** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం రోజున మదర్ తెరిసా పట్టణ సమైక్య ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి మున్సిపల్ చైర్పర్సన్ బుర్ర కొమురయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ , స్వయం సహాయక సంఘం సభ్యులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సక్రమంగా వినియోగించుకొని ప్రగతివ్రతం వైపు అడుగులు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ కే .ఉదయ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ , మెప్మా డి.ఎం.సి రాజేశ్వరి, సి. ఓ నిర్మల మరియు ఆర్పీలు మదర్ థెరిస్సా పట్టణ సమాఖ్య ఓ.బీలు ఎగ్గేటి రాదా, ఓరుగంటి లక్ష్మి తో పాటు స్వయం సహాయక సంఘం సభ్యులు పాల్గొన్నారు

# రైతులు రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా పచ్చి రొట్ట ఎరువులు వాడాలి

పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి



**రాయపర్తి మే 25 ప్రజా జ్యోతి**దరాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50% రాయితీతో పచ్చిరొట్ట విత్తనాలను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నత్రజని (యూరియా) వాడకానికి ప్రత్యామ్నాయంగా ప్రతి రైతు పచ్చి రొట్ట విత్తనాలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ విత్తనాలు చల్లుకొని నేల ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారి వీరభద్రం మాట్లాడుతూ వరి, మాగానులలో ఎకరానికి 12 కిలోల చొప్పున తొలకరి వర్షాలకు జీలుగా విత్తనాలు చల్లి 40 నుంచి 45 రోజులకు పూతదశకు ముందు భూమిలో కలిపి దున్నుకుంటే నేలకు పచ్చిరొట్ట అందుతుందన్నారు. ఈ క్రమంలో 20 నుంచి 50% వరకు నత్రజని సంబంధిత రసాయనిక వాడకం తగ్గించుకొని, నేల ఆరోగ్యం, పర్యావరణంరక్షించబడుతుందన్నారు. నేల చవుడు కాకుండా భూమి గుల్ల బారి, మిత్ర కీటకాల సంఖ్య పరిరక్షించ బడుతుందన్నారు. కార్యక్రమంలో ఏంఏఓ గుమ్మడి వీరభద్రం , ఏఈఓ సాయి, క్రాంతికుమార్, మనస్విని, మహబూబ్నగర్ సర్పంచ్, రైతులు తదితరులు పాల్గోన్నారు.

# స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

రక్తహీనత నివారణకు మహిళలు ముందుకు రావాలి

కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి




**వరంగల్ సిటీ, మే 25(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నగరంలోని చింతల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీలు, మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి శిబిరాన్ని పరిశీలించి మహిళలకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. ప్రతి మహిళ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధులు నిర్ధారణ అయితే వెంటనే తగిన చికిత్సలు తీసుకోవాలని సూచించారు. స్త్రీలలో రక్తహీనత అధికంగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి మహిళ తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే కుటుంబం ఆరోగ్యంగా, ఆర్థికంగా బలంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే జిల్లాలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న "ఆరోగ్య మహిళ క్లినిక్" సేవలను మహిళలు వినియోగించుకోవాలని కోరారు. రక్తహీనత, సంక్రమిత మరియు అసంక్రమిత వ్యాధులు, ఒబిసిటీ, గర్భసంబంధిత సమస్యలకు సంబంధించి పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహా మేరకు చికిత్సలు పొందాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీడబ్ల్యూఓ అధికారులు, వైద్యాధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజావాణిలో 103 ఫిర్యాదులు స్వీకరణ

అధికారులకు అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఆదేశాలు



**వరంగల్ సిటీ, మే 25(ప్రజాజ్యోతి):** నగర ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన "ప్రజావాణి" (గ్రీవెన్స్) కార్యక్రమంలో అదనపు కమిషనర్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. నగర ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన వినతులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా మొత్తం 103 ఫిర్యాదులు స్వీకరించగా వాటిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించినవి 48, ఇంజనీరింగ్ శాఖకు 32, రెవెన్యూ శాఖకు 9, హెల్త్ అండ్ శానిటేషన్ విభాగానికి 10, నీటి సరఫరా విభాగానికి 4 ఫిర్యాదులు నమోదయ్యాయి. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చంద్రశేఖర్ సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై సమగ్రంగా స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో శంకర్ లింగం, వెటర్నరీ వైద్యులు డాక్టర్ గోపాల్ రావు, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, పన్నుల అధికారి రామకృష్ణ, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేష్, హెచ్‌వో లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఎప్పుడు ఇస్తారు



**తొర్రూరు, మే 25, ( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా మే నెల నుండి ఇస్తానన్న వేతనాలు ఇంకా ఎప్పుడు ఇస్తారని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(టి యు సి ఐ అనుబంధం హెచ్106) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి ప్రశ్నించారు. సోమవారం తొర్రూర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల ప్రకటించిన కనీస వేతనాల కేటగిరిలో గ్రామపంచాయతీ కార్మికులను ఎందుకు చేర్చలేదని ఆయన ప్రశ్నించారు. చాలీచాలని జీతాలతో గ్రామపంచాయతీ కార్మికులు అనేక అవస్థలు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని అన్నారు.గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నుంచి మూడు నెలల వేతనాలు బకాయి ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వేతనాలను జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్స్ జీవన సవరించి కేటగిరీల వారిగా పంచాయతీ కార్మికులకు ప్రమోషన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించకపోతే దశలవారీగా ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడియాబీకు,రాష్ట్ర నాయకులు గాదర బోయిన సంతోష్ జిల్లా నాయకులు పైడిపాల ప్రమోద్, పోలేపల్లి రాజు ,బంధు రాము, మాలోతు యాకన్న, బానోతు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్అండ్ టి గెస్ట్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన

జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 25 (ప్రజా జ్యోతి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామ సమీపంలోని ఎల్ అండ్ టి గెస్ట్ హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, పరిశీలించారు.ఈ సందర్భంగా అగ్నిప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అగ్నిప్రమాదం జరిగినట్లు సమాచారం అందిన వెంటనే మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ సంకీర్త్ అన్నారు

# యువత అభివృద్ధికి ఆధునిక జిమ్



**భీమదేవరపల్లి మే 25 ప్రజా జ్యోతి** మండలంలోని ములుకనూరులో ఆధునిక వ్యాయామశాల ఏర్పాటు చేయాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కు డా. ఎదులపురం తిరుపతి సోమవారం వినతిపత్రం సమర్పించారు. హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ అయిన దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన గ్రామ సమగ్రాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల పెంపుపై చర్చించారు. ఈ సందర్భంగా ములుకనూరుకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత పడాల చంద్రయ్య సేవలను స్మరించుకుంటూ యువత శారీరక, మానసిక వికాసం కోసం ఆయన స్మారకార్థం అత్యాధునిక ప్రభుత్వ వ్యాయామశాల ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా కోరారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని దత్తాత్రేయ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రతి శిశువు ఆరోగ్య రక్షణే లక్ష్యం: సీడీపీఓ స్వరూప



**భీమదేవరపల్లి మే 25 ప్రజా జ్యోతి :** మండలంలోని ముల్కనూరులో రెండో అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం "ప్రజా పాలన--90 రోజుల కార్యక్రమం"లో భాగంగా పోషకాహార మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ స్వరూప మాట్లాడుతూ గర్భధారణ దశ నుంచే శిశువుకు అవసరమైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం సమతుల్య ఆహారం అందిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ప్రతి తల్లి పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించి పోషకాహార లోపం రాకుండా చూసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదలపై అంగన్‌వాడీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారని చెప్పారు. తల్లి పాలు చిన్నారులకు ఉత్తమ ఆహారమని, సమయానికి టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని వివరించారు. గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అంగన్‌వాడీ సేవలను మరింత బలోపేతం చేసేందుకు సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముల్కనూర్ పీహెచ్‌సీ వైద్యురాలు జ్యోత్స్న, సూపర్వైజర్ అనిత, ఏఎన్ఎం కళ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రామప్పలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణి



**వెంకటాపూర్ మే 25 (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో సరస్వతి అంత్య పుష్కర భక్తులకు సోమవారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని రామప్ప దేవాలయం కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈఓ భాస్కర్ మాట్లాడుతూ..కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు వెల్తున్న భక్తులు తిరుగు ప్రయాణంలో రామప్పను సందర్శించే అవకాశం ఉన్నందున,భక్తులకు విజయవాడ పట్టాణానికి చెందిన కోనేటి ఏడుకొండలు - దుర్గశ్రీలక్ష్మి దంపతులు దాతగా పంపిణి చేయడం అబినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరీష్ శర్మ,ఉమాశంకర్,ఆలయ సిబ్బంది సంతోష్,దామోదర్, రత్న కుమారి,టూరిస్ట్ గైడ్ విజయ్ కుమార్,టూరిస్ట్ పోలిసులు శ్రీనివాస్,అరుణ్, పురావస్తు శాఖ,గార్డెన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బీసీలకు అవకాశం

ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన బీసీ నేత ద్యాగల శ్రీనివాస్




**నర్సంపేట మే 25 (ప్రజా జ్యోతి)** నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) కమిటీలో బీసీ లను గుర్తించి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి డైరెక్టర్లు గా 7 గురికి అవకాశం కల్పించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఎమ్మెల్యే కు అభినందనలతో పాటు కృతజ్ఞతలు తెలియజేశారు. డైరెక్టర్లు గా అవకాశం పొందిన లక్కర్సు రమేష్ (నర్సంపేట), కీసరి వెంకటేశ్వర్లు(నర్సంపేట), కొలిపాక రాజయ్య(కమ్మపెల్లి), జినుకల సంపత్(రామారం), దామెర రవీందర్(ఆకుల తండ) మహిళా డైరెక్టర్లు కత్తి చైతన్య,(లక్నెపెల్లి), దోని కీర్తన, (నర్సంపేట) లకు ద్యాగల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్,పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్,మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పెరక తదితరులు పాల్గొన్నారు.

# పని ప్రదేశాలలో మహిళలకు పోష్ చట్టం రక్షణ కవచం

**పోష్ చట్టంపై అందరికీ తప్పనిసరిగా అవగాహన కల్పించాలి**

**మహిళలను వేధిస్తే కఠిన చర్యలు**

**మహిళల భద్రతే ప్రథమ ప్రాధాన్యం**

**ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవ రావు**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** పని ప్రదేశాలలో మహిళలకు పోష్ చట్టం ఒక రక్షణ కవచం వలె ఉంటుందని,పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం - 2013పై ప్రతిఒక్కరికీ తప్పనిసరిగా అవగాహన కల్పించాలని,మహిళలను వేధిస్తే చట్టం ప్రకారం కఠిన శిక్షలు విధించబడతాయని జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు తెలిపారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే సోమవారం నుండి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలలో భాగంగా "మహిళల భద్రత -- రక్షణ"కార్యక్రమం సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పని ప్రదేశాలలో మహిళలపై లైంగికవేధింపుల నివారణ చట్టంపై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పని ప్రదేశాల్లో మహిళలు గౌరవంగా,భయభ్రాంతులు లేకుండా పనిచేసే వాతావరణం కల్పించాలని అన్నారు.పోష్ చట్టం మహిళా ఉద్యోగులకు రక్షణ కవచంలా పనిచేస్తుందని పేర్కొన్నారు.ప్రతి కార్యాలయంలో 10 మందికి పైగా ఉద్యోగులు ఉంటే అంతర్గత ఫిర్యాదుల కమిటీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వేధింపులకు గురైన మహిళలు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా బాధ్యులపై నిర్దేశిత గడువులోపు చర్యలు తీసుకునేలా చూస్తామని అన్నారు.పోష్ చట్టంపై ప్రతి ఉద్యోగికి అవగాహన కల్పించాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. మహిళా ఉద్యోగుల భద్రతకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని,ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.షీ-టీమ్స్,భరోసా కేంద్రాల సేవలను సైతం వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత మాట్లాడుతూ..జిల్లాలో సోమవారం నుండి 30వ తేదీ వరకు ఘనంగా మహిళా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.పోష్ చట్టంపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. "బాల్య వివాహం - బతుకు ఆగం"అనే నినాదంతో బాల్య వివాహాల రహిత ములుగు జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం పోష్ చట్టం, న్యూట్రిషన్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహ దేవరావు,జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్.మహేందర్ జీ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావుతో కలిసి ఆవిష్కరించారు. అంతకుముందు చట్టబద్ధ మైన దత్తతను ప్రోత్సహించడం కొరకు, చట్టబద్ధమైన దత్తతపై అవగాహన పెంచుట కొరకు దత్తత సహాయక కేంద్రంను ప్రారంభించి,మహిళా భద్రత పై సంతకాల సేకరణను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపల్ చైర్మన్ చంద్రకళ,ఆర్డీఓ వెంకటేష్,డీఎస్పీ కిషోర్ కుమార్, జిల్లా అధికారులు,సిడిపిఓలు, అన్ని మండలాల తహాశీల్దార్లు, ఎంపీడీఓలు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రీట్ కాల్స్ హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఆధ్వర్యంలో 60 వేల రూపాయలు సామాగ్రి పంపిణీ..

**మండల పరిషత్ ప్రాధమికొన్నత పాఠశాలకు 16డ్యూయల్ డెస్క్ బెంచీలు,1 వాటర్ డిస్పెన్సర్ బహూకరుణ.**

**పేద పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలు,రైతులకు తదితర వాటిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు మా వంతు కృషు**



**కురవి,మే,25,(ప్రజాజ్యోతి),** కురవి మండలకేంద్రంలోని సుంధనపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్ట్రీట్ కాస్ హైదరాబాద్ యూత్ అసెంబ్లీ వారి ఆధ్వర్యంలో సుమారు 60000-రూపాయలు విలువచేసే 16 డ్యూయల్ డెస్క్ బెంచీలు,1 వాటర్ డిస్పెన్సర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కి బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న అధ్యక్షత వహించారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... స్ట్రీట్ కాల్స్ హైదరాబాద్ యూత్ అసెంబ్లీ వారు పేద మధ్యతరగతి పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలో డ్యూయల్ డెస్క్ బెంచీలు,వాటర్ డిస్పెన్సరీ బహుకరించడం ఎంతో అభినందనీయం అన్నారు.అడ్వైజర్ నిహాల్ కృష్ణ మాట్లాడుతూ...మేము స్థాపించిన స్ట్రీట్ కాస్ హైదరాబాద్ యూత్ అసెంబ్లీ అనేది పేద పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలు, రైతులకు తదితర వాటిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి ఎంతగానో కృషి చేస్తుంది.అందులో భాగంగానే సోమవారం ప్రాథమికొన్నత పాఠశాల ,సూదనపల్లిలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్ట్రీట్ కాల్స్ హైదరాబాద్ యూత్ అసెంబ్లీ అడ్వైజర్,చైర్ పర్సన్, చేయరా ప్రాజెక్టు డైరెక్టర్,వైస్ చైర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లను శాలువా, మెమెంటోలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్ట్రీట్ కాస్ హైదరాబాద్ యూత్ అసెంబ్లీ అడ్వైసర్ నిహాల్ కృష్ణ,చైర్ పర్సన్ రాహుల్, వైస్ చైర్ ప్రాజెక్ట్ జీరో హంగర్ పాతూరి దిలీప్,స్ట్రీట్ కాస్ హైదరాబాద్ యూత్ అసెంబ్లీ చైర్ ఆఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నేర్దం బాలకృష్ణ, వైస్ చైర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీజ, శ్రీ మరియు స్ట్రీట్ కాస్ హైదరాబాద్ యూత్ అసెంబ్లీ సభ్యుల,తో పాటు పాఠశాల ఏఏ పీసీ చైర్మన్ ఎలమశెట్టి ధనమ్మ,సూదనపల్లి గ్రామ సర్పంచ్ నీలం వెంకన్న,ఉప సర్పంచ్ వెంపటి విజయ్,వార్డు సభ్యులు అక్కినపల్లి లింగన్న,గాండ్ల రజిత సతీష్ ,వెంపటి దుర్గయ్య, వెంపటి అరుణ శేఖర్, సందు కృష్ణవేణి వెంకన్న,గంగాధరి రజిత వెంకట నరసయ్య,గ్రామ పెద్దలు మాజీ దేవాలయ ధర్మకర్త మండలి,మెంబర్ కన్నెగంటి వెంకటరమణ,నీలం సుధాకర్,దుస్సా మల్సూర్,మాజీ ఎంపీటీసీ అడిదల దేవేందర్,మాజీ ఉప సర్పంచ్ నాగనబోయిన మహేందర్,ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్,ఎండి. అంజద్ పాషా,జి.బాలరాజు,కే. సారంగం,గ్రామ పెద్దలు,ఏ.ఏ.పీ.సి సభ్యులు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కొనసాగించాలి..

**కలెక్టర్ కు వినతిపత్రం అందచేసిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు..**



**హనుమకొండ, జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లాలోని ప్రైవేట్, అన్ఎయిడెడ్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు గతంలో అమలులో ఉన్న విధంగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా 50 శాతం ఫీజు రాయితీ కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా శాఖ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను కోరింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్కు సమర్పించిన వినతిపత్రంలో జర్నలిస్టుల పిల్లలు ప్రైవేట్, అన్ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యా ఖర్చులు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో జర్నలిస్టు కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారం ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అందువల్ల గతంలో అమలులో ఉన్న విధంగానే ఈ విద్యా సంవత్సరానికి కూడా జిల్లాలోని అన్ని ప్రైవేట్, అన్ఎయిడెడ్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా సంబంధిత అధికారులకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి డీఈఓను అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, జిల్లా కార్యదర్శి ఊటుకూరు సాయిరాం, కోశాధికారి విష్ణువర్ధన్, ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ బొల్లారం సదయ్య కోశాధికారి అమర్, మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కంకణాల సంతోష్, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# జిల్లాలో కారుణ్య నియామకాల ద్వారా ఐదుగురికి ఉద్యోగాలు

**బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది**

**అర్హులకు పారదర్శకంగా కారుణ్య నియామకాలు**

**ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యం**

**ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవ రావు**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ఉద్యోగంలో ఉన్న సమయంలో మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కారుణ్య నియామకాల విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నదని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవ రావు తెలిపారు.సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవ రావు,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి కారుణ్య నియామకాల ద్వారా అర్హులైన ఐదుగురికి ములుగు జిల్లా పరిధిలోని వివిధ మండల పరిషత్ కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగుల కుటుంబాలకు ఉపాధి భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పని చేస్తోందన్నారు.ఈ నియామకాలతో సంబంధిత కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం లభించడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు భవిష్యత్తుపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు.అందులో భాగంగా ఏ.వెంకటలక్ష్మిని వెంకటాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో, పి.భానును ములుగు ఎంపిడిఓ కార్యాలయంలో, డి.హరీష్ ను ఏటూరు నాగారం ఎంపిడిఓ కార్యాలయంలో, పి.వంశీ కృష్ణను వాజేడు ఎంపిడిఓకార్యాలయంలో, పి.సునీతను తాడ్వాయి మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపల్ చైర్మన్ చంద్రకళ,ఆర్డీఓ వెంకటేష్,డీఎస్పీ కిషోర్,జిల్లా అధికారులు,సీడీపీఓలు,అన్ని మండలాల తహాశీల్దార్లు, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బాయిపాలెంలో రోడ్డు పనులకు శ్రీకారం

రూ.1.35 లక్షలతో తారు రోడ్డు నిర్మాణం



**మరిపెడ,మే25(ప్రజాజ్యోతి)** మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని అగస్తేశ్వర స్వామి గుట్టకు వెళ్లే రహదారి అభివృద్ధి పనులను జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.పంచాయతీరాజ్ శాఖ నిధుల నుంచి రూ.1.35 లక్షల వ్యయంతో ఈ పనులకు అనుమతులు మంజూరైనట్లు ఆయన తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి ప్రాధాన్యత లభిస్తోందన్నారు.365 జాతీయ రహదారి నుంచి అగస్తేశ్వర స్వామి గుట్ట వరకు సుమారు కిలోమీటరు మేర రహదారిని అభివృద్ధి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించనున్నట్లు తెలిపారు.చెరువు కట్టకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించి తారు రోడ్డు నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ సోమన్న, ఉపసర్పంచ్ షేక్ షరీఫ్,వార్డు సభ్యులు జినక ఉపేందర్,బోడ రామ్‌సింగ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గంట్ల నరసింహారెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు జినక ప్రమోద్,ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి,కరోబార్ అల్వాల యాదగిరి,నాయకులు బోడ రవి, మాజీ ఎంపీటీసీ జినక వీరయ్య, తల్లాడ లక్ష్మీకాంత్,బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి

ములుగు జిల్లా కలెక్టర్ భోర్ఢడే హేమంత్ సహదేవ రావు





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**ంప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు అందించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ భోర్ఢడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు.సోమవారం ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 113 దరఖాస్తులురాగా, వాటిలో ఇందిరమ్మ ఇళ్లకు 25,పెన్షన్లు 51,ఇతర శాఖలకు సంబంధించినవి 37 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు.వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి,సమస్యను పరిష్కరించాలని, ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. గతవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా కారణాలవల్ల క్రింది స్థాయి కార్యాలయాల్లో సమస్యను పరిష్కరించలేక పోతే, వాటికి సంబంధించిన పూర్తి వివరాలను ఫిర్యాదు దారునికి తెలియజేయాలని, పైస్థాయి కార్యాలయంలో ఏ అధికారికి,ఏ విధంగా తమ సమస్యను తెలియజేయాలో క్షుణ్ణంగా వివరించాలని స్పష్టం చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజావాణి దరఖాస్తులు అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండకూడదని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లాఅదనపు కలెక్టర్లు సిహెచ్.మహేందర్ జీ,సంపత్ రావు,అన్నిశాఖల జిల్లా అధికారులు,అన్ని మండలాల తహాశీల్దార్లు, ఎంపీడీఓలు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ



**ములుగు మే 25 (ప్రజా జ్యోతి):** ములుగు మండలం జంగాలపల్లి గ్రామంలోని క్రాస్ రోడ్ పశువుల సంత వద్ద స్ఫూర్తి మహిళా గ్రామ సమాఖ్య భవన హాల్ నిర్మాణానికి ముడుతనపల్లి మోహన్ సోమవారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, సంఘ బలోపేతం, గ్రామ ప్రగతికి ఈ భవన హాల్ ఎంతో ఉపయోగపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల మానస -- కిషోర్, వార్డు సభ్యులు భీమగాని అశోక్, ఇప్ప విజయ, ఆవుల ఉమ, సీసీ విజయలక్ష్మి, మహిళా సంఘాల సీఏలు, వివోలు, మహిళా సంఘం మహిళలు, గ్రామ పంచాయతీ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ?నేటి నుంచే రోహిణి కార్తె.. భానుడి భగభగలు!




**చెన్నారావుపేట మే 25( ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో నేటి నుంచే రోహిణి కార్తె ప్రారంభం కానుంది. జూన్ 8వ తేదీ వరకు కొనసాగే ఈ కార్తె కాలంలో ఎండల తీవ్రత గరిష్ట స్థాయికి చేరుకోనుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఎండ వేడిమి వల్ల డీహైడ్రేషన్, తీవ్ర అలసట బారిన పడకుండా ఉండటానికి రోజంతా తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ పానీయాలు తీసుకోవాలని కోరారు. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ ధరించాలని, లేత రంగు కాటన్ దుస్తులకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆహారంలో పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిపుణులు స్పష్టం చేశారు.

## మహిళా సంఘం భవనానికి భూమి పూజ సర్పంచ్ గొరిగే ఉప్పలమ్మ



**లింగాల గణపురం, మే, 25 (ప్రజా జ్యోతి):-** మండలంలోని నాగారం గ్రామంలో మహిళా సంఘ భవనానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తుందని మహిళలకు బ్యాంకు రుణాలు తక్కువ వడ్డీకి అందజేస్తుందని ఆమె తెలిపారు . కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొట్ల హరీష్ , కార్యదర్శి అమరేందర్ రెడ్డి, సీసీ సంపత్, రాములు, సుజాత, శ్రీహరి గోరిగే అనిల్ ,మల్లయ్య ,రాజు, వెంకటేష్ గౌడ్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం పై అధికారులకు దిశా నిర్దేశం

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ మే 25(ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ అధికారులతో వచ్చే జూన్ నెలలో వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమం పై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు 18 లక్షలకు పైగా మొక్కలు నాటే లక్ష్యం ఉన్నట్లు తెలిపారు. ముందస్తుగానే మొక్కలు నాటేందుకు ఫిట్టింగ్ చేసి ఉంచాలన్నారు. డి ఆర్ డి ఓ లక్ష్యం 6 లక్షలు గా ఉందని తెలిపారు. మొక్కలు నాటే ప్రాంతాలను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖలు నిర్దేశిత లక్ష్యాన్ని చేరే విధంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. మొక్కలు నాటిన అనంతరం జియో ట్యాగింగ్ చేయాలన్నారు. మొక్కలు నాటే ప్రాంతాన్ని కూడా వెబ్ సైట్ లో నమోదు చేయాలన్నారు. మొక్కలు నాటే ప్రాంతాలను




ముందస్తుగా అధికారులు ఎంపిక చేయాలని తెలియజేశారు. మొక్కలు నాటే కార్యక్రమం పై వివిధ ప్రభుత్వ శాఖలకు నిర్దేశిత లక్ష్యాన్ని నిర్దేశించినట్లు పేర్కొన్నారు. ఆయా ప్రభుత్వ శాఖల వారీగా నిర్దేశిత మొక్కలు నాటే లక్ష్యం గురించిన వివరాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మొక్కలు నాటే ప్రాంతం, నిర్దేశిత లక్ష్యాన్ని బట్టి ఎన్ని మొక్కలు నాటాలనే వివరాలను త్వరగా సమర్పించాలన్నారు. సంబంధిత శాఖల నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి అటవీ శాఖ అధికారి బి. నిఖిత మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లాకు ఈ సంవత్సరం 18 లక్షల17వేల 400 మొక్కలు నాటే లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. మొక్కలు నాటే ముందు ఆ ప్రాంతం ఎంపికను ముందుగా నిర్ణయించాలని అధికారులకు సూచించారు. ఎంపిక చేసిన ప్రాంతంలో ఎన్ని మొక్కలు నాటుతారనే వివరాలను అధికారులు తెలియజేయాలన్నారు. వన మహోత్సవం ప్రారంభం నాటికి నర్సరీల్లో మొక్కలు సిద్ధంగా ఉండాలన్నారు. మొక్కలు నాటే ప్రాంతాలను ఎంపిక చేసిన తర్వాత వర్షాలు ప్రారంభంలో మొక్కలు నాటితే పెరుగుతాయన్నారు. రానున్న రెండేళ్ల కాలానికి కూడా నిర్దేశిత మొక్కల నాటే లక్ష్యం గురించి వివరాలు అందజేయాలని, ఆ వివరాల నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలియజేశారు. నర్సరీల్లో మంచిగా పెరిగిన మొక్కలను నాటేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఏ నర్సరీ నుండి ఏ ప్రాంతంలో ఎన్ని మొక్కలు నాటుతున్నామనే వివరాలు అధికారుల వద్ద ఉండాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వన మహోత్సవం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన తర్వాత జిల్లాలో ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, డీఆర్డీవో మేన శ్రీను, జడ్పీ సీఈవో శేషాద్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

**తొర్రూరు, మే 25 ( ప్రజా జ్యోతి )** ఆర్టీసీలో పనిచేసి పదవి విరమణ పొందిన ఉద్యోగస్తులకు ఆర్టీసీ సంస్థ ఇవ్వాల్సిన పాత బకాయిలను చెల్లించాలని తొర్రూరు డిపో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు.




ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులు సోమవారం ఆర్టీసీ డిపో ముందు నిరసన చేసి, డిపో మేనేజర్ పద్మావతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు డిపోలో వివిధ హోదాలలో పనిచేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించి డిపో అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించి ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పాటు అందించిన ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. రిటైర్డ్ అయిన తర్వాత 2017 నుండి రావాల్సిన ఆర్ పిఎస్ అరియర్స్ ఇప్పటి వరకు 9 సంవత్సరాల కాలం సెటిల్మెంట్లు సకాలంలో రాక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. 2017 అరియర్స్ 2024 ఏప్రిల్ వరకు రావాల్సిన గ్రాడ్యుటి, లీవ్ ఎన్కాష్మెంట్ డిఫరెన్స్ డబ్బులు చెల్లించలేదని, వీటికి తోడు అరకొర పెనన్ పత్రాలలో కొన్ని సూక్ష్మ లోపాలు ఉన్నాయని, వాటిని ఈపీఎఫ్ఓ వారు తిరస్కరణకు గురిచేసి ఇబ్బందులు పెడుతున్నారని,డీడీలు చెల్లించిన కొందరికి హయ్యర్ పెన్షన్ 20 నెలలు గడిచినను ఇంకా మంజూరు చేయడం లేదని అన్నారు. 2013-17 వేతన వివరాలు ఈపీఎఫ్ఓకు పంపకుండా పెన్షన్ పెరిగే అవకాశం లేకుండా చేయడం వల్ల పూర్తిగా నష్టపోతున్నామని, ఆర్టీసీ లోన్ రిటైర్డ్ ఉద్యోగులు అప్పులు తీరక అధిక వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని, 2025 నవంబర్ నుండి వారికి చెల్లించాల్సిన గ్రాట్యూటీ సెటిల్మెంట్ శాలరీ ఇంతవరకు చెల్లించలేదని, పిఎఫ్ కు సంబంధించిన డీడీలు చెల్లించి పిఎఫ్ పెన్షన్ రానివారు పెన్షన్ పత్రాలు తిరస్కరణ గురైన వారు ఇబ్బందులు పడుతున్నారని, తార్నాక మెడికల్ సౌకర్యాల విషయంలో కానీ, సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణానికి అనుమతి కూడా ఇవ్వడం లేదని వాపోయారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి రావాల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 70 మంది ఆర్టిసి విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ మే 25(ప్రజా జ్యోతి)** ప్రజావాణి అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ వివిధ శాఖ అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్



ఎన్. రవి స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన వెంటనే సంబంధిత అధికారులను వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అక్కడికక్కడే ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ ప్రజలు 248 అర్జీలను కలెక్టర్, అదనపు కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ శ్రీనివాస్, ఆర్డీవో రాథోడ్ రమేష్, జడ్పీ సీఈవో శేషాద్రి, డిఆర్డీవో మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ కరుణాకర్‌కు ఘన నివాళి -

కేసముద్రంలో సంస్మరణ సభ

**కేసముద్రం మే 25 (ప్రజాజ్యోతి):** ఇటీవల అకాల మరణం చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఇనుముల కరుణాకర్‌కు కేసముద్రం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. స్థానికంగా జరిగిన సంస్మరణ సభలో ఫోటోగ్రాఫర్ మిత్రులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కరుణాకర్ చిత్రపటానికి పూలమాల వేసి



నివాళులర్పించిన అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దశాబ్దాలుగా ఎంతోమంది జీవితాల్లోని తీపి గురుతులను తన కెమెరాలో బంధించిన కరుణాకర్ ఇక లేరనే వార్త జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కరుణాకర్ కేవలం ఫోటోగ్రాఫర్ మాత్రమే కాదు, అందరితో కలిసిమెలిసి ఉండే మంచి మనసున్న వ్యక్తి అని కొనియాడారు. ఆయన లేని లోటు ఫోటోగ్రాఫర్ కుటుంబానికి, అసోసియేషన్‌కు తీరనిదని పేర్కొన్నారు. కరుణాకర్ కుటుంబానికి అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రూ. 25,500 వేల ఆర్థిక సహాయం భరోసా ఇచ్చారు.

# గర్భిణులు సరైన పోషకాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ మే 25(ప్రజా జ్యోతి)** గర్భిణీలు సరైన పోషకాహారం తీసుకునే విధంగా అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 25 నుండి 30వ తేదీ వరకు జరుగుతున్న మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని పోషణ మేళా, వంటల పోటీ, గర్భిణులకు రక్త పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లా మహిళా శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖలు సమన్వయంతో జరుగుతున్న ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. గర్భిణులు సరైన పోషక ఆహారాన్ని తీసుకునేవిధంగా అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించాలన్నారు. జంక్ ఫుడ్ ను తీసుకోవద్దని, ఆహార విధానంలో ఇంట్లో తయారు చేసుకున్న ఆహార పదార్థాలను తినే విధంగా అవగాహన కల్పించాలన్నారు. రోజువారి ఆహారంలో ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. రెండు సంవత్సరాల వరకు పిల్లలకు నూనె, సాల్ట్, షుగర్ ఇవ్వకూడదన్నారు. అంగన్వాడీ




కేంద్రాలలో ప్రతిరోజు పోషకాహారాన్ని అందిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి విశ్వజ మాట్లాడుతూ సమతుల ఆహారం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతిరోజు వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం అయ్యేవరకు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సరైన సమయంలో గర్భిణీలు టీకాలు వేసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని



అందించిన వాళ్ళవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ అంగన్వాడి కేంద్రాల నుండి పోషకాహార పదార్థాలను తయారుచేసి ప్రదర్శించగా కలెక్టర్ వాటిని పరిశీలించి వంటల పోటీని నిర్వహించారు. గర్భిణీలకు రక్త పరీక్షలను నిర్వహించి ఆరోగ్య సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపివోలు స్వరూప, స్వాతి, ఏసిడిపిఓ సింధూరాణి, సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ డిసి సుమలత, డిపిఏ , బీసీ లు డిఎంసీ కళ్యాణి, డి హెచ్ ఈ డబ్బులు సిబ్బంది అంగన్వాడీ టీచర్లు, గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ క్రీడాకారుడి ఆవేదన'

అర్పనపల్లి బిడ్డపై వివక్ష ఎందుకు?

అంబేద్కర్ విగ్రహం సాక్షిగా పోరాట బాట పట్టిన షేక్ షాహిద్..





**కేసముద్రం, మే 25(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ వేదికలపై దేశం కోసం పతకాలు సాధించిన క్రీడాకారుడికి సొంత గడ్డపై దక్కాల్సిన గౌరవం ఇదేనా? అని అర్పనపల్లి గ్రామానికి చెందిన అంతర్జాతీయ క్రీడాకారుడు, తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి సోషల్ మీడియా చైర్మన్ షేక్ షాహిద్ ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు, క్రీడాకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించడంపై నిరసిస్తూ, సోమవారం కేసముద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన తన మిత్రులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా షాహిద్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఎన్నికల సమయంలో గెలుపు కోసం మా కష్టం, మా సేవలు కావాలి.. అధికారం రాగానే మమ్మల్ని నిర్లక్ష్యం చేయడం ఏ రకమైన ప్రజా పాలన? కష్టపడే తత్వం ఉన్న నిరుద్యోగులను రాజకీయ కారణాలతో వేధించడం దుర్మార్గం. ఒక ఉద్యమకారుడి బిడ్డగా, దేశం గర్వించేలా ఆడిన క్రీడాకారుడిగా నాకు కనీస గుర్తింపు ఇవ్వరా?" అని నిలదీశారు. రాజకీయ కక్ష సాధింపులతో ఒక యువకుడి జీవితాన్ని, క్రీడా కెరీర్‌ను బలి చేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. "ప్రభుత్వ హామీలను నమ్మి, రాత్రింబగళ్లు శ్రమించిన యువతను నట్టేట ముంచడం మీ మార్కు రాజకీయమా?" అని ప్రశ్నించారు. సొంత ఊరి బిడ్డగా, కష్టాల్లో ఉన్న యువకుడిగా తనకు న్యాయం చేయమని వేడుకుంటున్నా ఎవరూ స్పందించకపోవడంపై ఆయన ఆవేదన చెందారు. ప్రజా ప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా, కాలయాపన తప్ప ఫలితం లేదని, అందుకే అంబేద్కర్ విగ్రహం సాక్షిగా తన ఆవేదనను వెళ్లగక్కుతున్నానని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, తనకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఉద్యోగ అవకాశం కల్పించాలని, లేనిపక్షంలో ప్రజా సంఘాలను కలుపుకుని పోరాటాన్ని ఉధృతం చేస్తానని షాహిద్ హెచ్చరించారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

నాగారంలో మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన

**హసన్‌పర్తి, మే 25(ప్రజాజ్యోతి):** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోట్లాది మహిళలను సంపన్నులుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు అన్నారు. హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం నాగారం గ్రామంలో మహిళా వారోత్సవాల సందర్భంగా మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులతో కలిసి వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితేనే గ్రామీణ సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. మహిళా సంఘాలు గ్రామాభివృద్ధికి




వేదికలుగా ఎదగాలని సూచించారు. నాగారంలో నిర్మించనున్న మహిళా సంఘ భవనం మహిళలకు శాశ్వత వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సులు నిర్వహించుకునే అవకాశం ఉంటుందన్నారు. మహిళలు సమిష్టిగా ముందుకు వస్తే గ్రామాభివృద్ధిలో విశేష మార్పులు తీసుకురాగలరని పేర్కొన్నారు. మహిళల విద్య, ఆరోగ్యం, ఉపాధి, స్వయం ఉపాధి రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాల ద్వారా గ్రామ సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు



వెల్లడించారు. అనంతరం గ్రామంలోని పలు సమస్యలను అధికారులతో కలిసి పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సందరాజు లావణ్య--సంతోష్, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, వ్యవసాయాధికారి అనురాధ, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన.

**బయ్యారం,,మే 25. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం జగ్గుతండా పంచాయతీలో మహిళా సంఘ భవన నిర్మాణానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ దీపిక హాజరై సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణతో కలిసి



సోమవారం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం వెలుగుబాట వీవో సభ్యులకు భవనం నిర్మించుకోవడానికి రూ. 10 లక్షలు మంజూరు చేసింది. కాగా సర్పంచ్,పాలకవర్గ సభ్యులు,ఐకేపీ సిబ్బందితో పాటు మహిళా సంఘ సభ్యులు భూమి పూజ చేశారు. మహిళా సంఘ సభ్యులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి భవన నిర్మాణం చేపట్టనున్నట్లు,మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంజా వీరస్వామి,పంచాయతీ కార్యదర్శి శ్రీహరి,వార్డు సభ్యులు వట్టం సావిత్రి, కంద్రాతి యాకేష్,ఈసం పావని, బండారి స్వాతి, మక్కల దుర్గారావు, అంగిరేకుల లలిత, ధర్మాసోత్ కవిత, రాఘవేంద్ర,ఐకెపి సిబ్బంది,గ్రామ ప్రజలు పెద్దలు,మహిళా సంఘాల ఉద్యోగులు,గ్రామ మహిళలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జనగామ జిల్లా ప్రతినిధి, మే 25 (ప్రజాజ్యోతి) : ఈ నెల 28న బక్రీద్ పండుగ సందర్భంగా (స్టేట్ ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్, సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రుయాల్టీ టు అనిమల్స్) నిబంధనలకు అనుగుణంగా ఎలాంటి జంతు బలులు జరగకుండా ఉండేందుకు డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పశుసంవర్ధక శాఖ అధికారులు, హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధివిధానాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ - 48 ప్రకారం పశుజాతుల రక్షణ, వాటిని అభివృద్ధి చేయుట, జంతువుల వధించుట నిషేధమని అన్నారు. ఈ ఆర్టికల్ ప్రకారంగా ఆవులు, దూడలు, పాలిచ్చే పశువులు, పనిచేసే పశువులను వధించడం నిషేధమని పేర్కొన్నారు. గోమాతను పరిరక్షించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని, చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయాలన్నారు. పండుగను పురస్కరించుకొని మాంసపు విక్రయాల వద్ద మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య మెరుగుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను విజయవంతంగా నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు.



ఈద్గా ప్రాంగణాల్లో తాగునీరు, వైద్య సదుపాయాలు, ఫైర్ ఇంజన్‌లు, పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ శాఖ ద్వారా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పండుగ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పంచాయతీ శాఖ ద్వారా తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ క్రమంలో పంచాయతీ కార్యదర్శులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి అవసరమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని, ఎండల తీవ్రత దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యర్థాలను కాలువల్లో వేయకుండా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ఆదేశించారు. గోశాలల స్థాపనకు కృషి చేయాలని హిందూ మత పెద్దలను కోరారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ జిల్లాలో బక్రీద్ పండుగను ప్రశాంతంగా, సోదరభావంతో నిర్వహించుకోవాలని తెలిపారు. జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా మొత్తం మూడు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అక్రమ రవాణాపై నిఘా మరింత కట్టుదిట్టం చేశామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ కర్టెన్లు ఏర్పాటు చేయడం, వ్యర్థాలను ఒకేచోట ప్రత్యేక బాక్సుల్లో వేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. పండుగ సమయంలో పరస్పర సహకారం, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. అంతకుముందు హిందూ, ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ సమాజానికి మంచి చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్న కలెక్టర్ కు అన్ని వర్గాలు సహకరించాలని, పరిపాలనకు నిదర్శనంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వ్యవహరిస్తున్నారని హిందూ, ముస్లిం మత పెద్దలు కొనియాడారు. జనగామకు ప్రత్యేక స్థానం ఉందని, హిందూ, ముస్లింలు రక్త సంబంధీకుల్లా సామరస్యంగా కలిసి జీవిస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో డివిహెచ్ఓ మురళీధర్ రావు, ఇతర సంబంధిత అధికారులు, హిందూ, ముస్లిం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**న్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి**

**ప్రముఖులు, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 25 (ప్రజాజ్యోతి)** : తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2న జరుపుకొనే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై అధికారులు సంయుక్తంగా పనిచేయాల్సిందిగా సూచించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణలో భాగంగా కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, చెత్తాచెదారం లేకుండా పిచ్చి మొక్కలను తొలగించాలని, వివిధ



శాఖల తరపున స్టాల్స్ లను ఏర్పాటు చేయాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని, జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీఓ, డీపీఆర్ఓ కలిసి తయారు చేయాలని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా జరిగే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు తగు ఏర్పాట్లను ముందస్తు జాగ్రత్తలతో నిర్వహించాలని స్పష్టం చేశారు. అగ్నిమాపక ఇంజన్ లను సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని, అమరవీరుల స్థూపం, స్టేజ్, పూలమొక్కల ఏర్పాటు, అలాగే వాటి అలంకరణ, తివాచీలను, బ్యారికేడ్ లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు, గౌరవ వందనం, పోలీసు బ్యాండ్ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లా, మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పని చేస్తూ అన్ని విభాగాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రధానంగా ప్రోటోకాల్ ఏర్పాట్లు, అవసరమైన వసతులు, ఆహ్వానాలు, స్పీచ్ కాపీలు ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. విద్య, మహిళా సంక్షేమం, యువజన, క్రీడల శాఖలు బహుమతుల ప్రదానం, ఉద్యోగ మేళా నిర్వహణకు సంబంధించిన నియామక ఉత్తర్వులు, అలాగే జిల్లాలో 1000 ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలను సిద్ధంగా ఉంచాలని, స్వయం సహాయక సంఘాల మహిళలకు ఎరువుల దుకాణాల కేటాయింపుకు సంబంధించి వర్చువల్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సన్నాహక సమావేశంలో జనగామ ఆర్డీఓ గోపీరాం, కలెక్టరేట్ ఏవో రవి కిరణ్, మునిసిపల్ కమిషనర్ లు, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "ఐకేపీ కేంద్రాల్లో కొనుగోళ్లు అస్తవ్యస్తం"

"రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోం..

'రైతు గోస - బీజేపీ భరోసా'లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు""కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు సున్నా.. కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్'

కేసముద్రం, మే 25(ప్రజా జ్యోతి):?కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మండిపడ్డారు.?తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'రైతు గోస - బీజేపీ భరోసా' కార్యక్రమంలో భాగంగా సోమవారం కేసముద్రం మండలంలో విస్తృత పర్యటన నిర్వహించారు. ?కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కేసముద్రం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ నాయకుల



బృందం సందర్శించింది. కేంద్రంలో పడిగాపులు కాస్తున్న రైతులతో నేరుగా మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న కష్టాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.?అనంతరం వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు వారాల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దే నిరీక్షించాల్సి రావడం దుర్మార్గమన్నారు ముందస్తు ప్రణాళికలు లేకపోవడం వల్లే గొనె సంచుల కొరత, రవాణా (లారీల) సమస్య వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తూకాల్లో జరుగుతున్న మోసాలపై, తరుగు పేరుతో క్వింటాలుకు చేస్తున్న కటింగ్‌లపై అక్కడి అధికారులను ఆయన నిలదీశారు. కొనుగోలు కేంద్రాలకు వస్తున్న రైతులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయని ధ్వజమెత్తారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నా కనీసం తాగడానికి మంచినీటి సౌకర్యం లేదని, నీడ కోసం టార్పాలిన్లు, షెడ్లు ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ రైతులకు పూర్తి స్థాయిలో కనీస వసతులు కల్పించి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి న్యాయం జరిగే వరకు బీజేపీ క్షేత్రస్థాయిలో పోరాడుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షు పొదిల నరసింహ రెడ్డి, కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్, మండల మున్సిపలిటి కన్వీనర్ బోగోజునగేశ్వర చారి, , మంగిశెట్టి నాగన్న, మల్యాల రాములు, పోలేపల్లి సంపత్ రెడ్డి, బానోత్ రాము, వెం సుదీష్ , కేసముద్రం మండల బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.


## నిబంధనలకు అనుగుణంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 25 (ప్రజాజ్యోతి)** : ఈ నెల 28న బక్రీద్ పండుగ సందర్భంగా (స్టేట్ ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్, సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రుయాల్టీ టు అనిమల్స్) నిబంధనలకు అనుగుణంగా ఎలాంటి జంతు బలులు జరగకుండా ఉండేందుకు డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పశుసంవర్ధక శాఖ అధికారులు, హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధివిధానాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ - 48 ప్రకారం పశుజాతుల రక్షణ, వాటిని అభివృద్ధి చేయుట, జంతువుల వధించుట నిషేధమని అన్నారు. ఈ ఆర్టికల్ ప్రకారంగా ఆవులు, దూడలు, పాలిచ్చే పశువులు, పనిచేసే పశువులను వధించడం నిషేధమని పేర్కొన్నారు. గోమాతను పరిరక్షించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని, చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయాలన్నారు. పండుగను పురస్కరించుకొని మాంసపు విక్రయాల వద్ద మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య మెరుగుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో బక్రీద్





పండుగను విజయవంతంగా నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. ఈద్గా ప్రాంగణాల్లో తాగునీరు, వైద్య సదుపాయాలు, ఫైర్ ఇంజన్‌లు, పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ శాఖ ద్వారా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పండుగ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పంచాయతీ శాఖ ద్వారా తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ క్రమంలో పంచాయతీ కార్యదర్శులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి అవసరమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని, ఎండల తీవ్రత దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యర్థాలను కాలువల్లో వేయకుండా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ఆదేశించారు. గోశాలల స్థాపనకు కృషి చేయాలని హిందూ మత పెద్దలను కోరారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ జిల్లాలో బక్రీద్ పండుగను ప్రశాంతంగా, సోదరభావంతో నిర్వహించుకోవాలని తెలిపారు. జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా మొత్తం మూడు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అక్రమ రవాణాపై నిఘా మరింత కట్టుదిట్టం చేశామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ కర్టెన్లు ఏర్పాటు చేయడం, వ్యర్థాలను ఒకేచోట ప్రత్యేక బాక్సుల్లో వేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. పండుగ సమయంలో పరస్పర సహకారం, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. అంతకుముందు హిందూ, ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ సమాజానికి మంచి చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళు న్న కలెక్టర్ కు అన్ని వర్గాలు సహకరించాలని, పరిపాలనకు నిదర్శనంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వ్యవహరిస్తున్నారని హిందూ, ముస్లిం మత పెద్దలు కొనియాడారు. జనగామకు ప్రత్యేక స్థానం ఉందని, హిందూ, ముస్లింలు రక్త సంబంధీకుల్లా సామరస్యంగా కలిసి జీవిస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో డివిహెచ్ఓ మురళీధర్ రావు, ఇతర సంబంధిత అధికారులు, హిందూ, ముస్లిం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.


## అంగీరేకుల సంజనకు విద్యా ప్రతిభా పురస్కారం...



బయ్యారం,మే 25. ప్రజా జ్యోతి మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో విద్యా ప్రతిభా పురస్కారోత్సవాలు హథి పథం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండలం జగ్గుతండ గ్రామానికి చెందిన అంగీరేకుల సంజన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 567 మార్కులతో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా హథి పథం ఫౌండేషన్ తరపున సంజనను విద్యా ప్రతిభా పురస్కారంతోపాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. వ్యవస్థాపక అధ్యక్షులు హథిరాం నాయక్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవ్వటానికి వారిని ప్రోత్సహించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుటకు వారిలో సామాజిక స్పృహ, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకునేటట్లు అవగాహన కల్పించడం, యువతను డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా అవగాహన కల్పిస్తూ వారిని పోటీ పరీక్షల వైపు మళ్ళించి మంచి మంచి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా అవగాహన కల్పిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతికిషన్, బొల్లి జయంతి, ఎస్ఐ ప్రశాంత్ బాబు, ఎంఈఓ లక్ష్మణ్ రావు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరిన 1,93,140 పుస్తకాలు పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే లోపే పుస్తకాలు చేరుకోవాలి


మొదటి రోజే ప్రతీ విద్యార్థి కి అందాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**జనగామ జిల్లా ప్రతినిధి, మే 25 (ప్రజాజ్యోతి** : ఈ విద్య సంవత్సరం కి సంబంధించి పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోపే అన్నీ పాఠశాలలకు పుస్తకాలు చేరాలని ప్రతీ విద్యార్థి కి పుస్తకాలని అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. జిల్లా పాఠశాల విద్యా శాఖ పుస్తకాల గోదాంలో ఉన్న పాఠ్య పుస్తకాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా సోమవారం బచ్చన్నపేట మండలంతో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 1వ తేదీ లోపు మొత్తం పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. జాగ్రత్తగా అన్ని పుస్తకాల అకౌంట్ ను రికార్డు చేసి అందించడమే కాకుండా రాబోయే వర్క్ బుక్స్ అకౌంట్ ని సక్రమంగా నిర్వహించాలని, చెదలు, ఎలుకల బారిన పడకుండా అమర్చి మండలాలకు సకాలంలో అందజేయాలన్నారు. రెండవ సెట్ పుస్తకాలు వచ్చేనాటికి ఐడిఓసి లోకి గోడౌన్ తరలించేలా అవసరమైన స్థలాన్ని కేటాయిస్తానని తెలియజేసారు. అలాగే గోడౌన్ ప్రాంగణంలో ఉన్న ప్రాథమిక పాఠశాల కు కాంపౌండ్ వాల్ అంచనా ప్రతిపాదనలను అందించాల్సినది గా ఆదేశించారు. తద్వారా బాలబాలికలకు సురక్షితమైన ఆట స్థలం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమములో ఎన్ టి బుక్స్ మేనేజర్, జీసీడిఓ గౌసియా బేగం, సిఎంఓ నాగరాజు బచ్చన్నపేట్, జనగాం మండలాల మండల విద్యాధికారులు శంకర్రెడ్డి, వెంకటరెడ్డి, పుస్తకాల డిస్ట్రిబ్యూషన్ నోడల్ టీం మెంబెర్స్ కేశవరావు, మధు రెండు మండలాల సిఆర్పి లు పాల్గొన్నారు.

## జిల్లా లైబ్రరీ సందర్శించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 25 (ప్రజాజ్యోతి)** : జిల్లా లైబ్రరీని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం సందర్శించి ఏయే ఏయే పుస్తకాలు ఉన్నాయని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోటీ పరీక్షలకు కావలిసిన మరిన్ని పుస్తకాలను అందుబాటులో పెట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## మెడిప్లస్ స్టోర్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గూగులోత్ శాంతి కిషన్ నాయక్



**బయ్యారం మే 25 ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం బస్టాండ్ సెంటర్ నందు డిసిసి బ్యాంక్ పక్కన హతీరామ్ నాయక్ మెడ్ ప్లస్ స్టోర్ ఓపినింగ్ కు ముఖ్య అతిథులుగా బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్, జెగ్గుతండా గ్రామపంచాయతీ సర్పంచ్ జయంతి, వెంకటకృష్ణ, బయ్యారం ఎస్ హెచ్ ఓ ప్రశాంత్ కుమార్ గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం బయ్యారం మండలం ఎంఈఓ లక్ష్మణ్ రావు ని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఇటీవలే బయ్యారం గర్ల్స్ హై స్కూల్ నందు పదవతరగతి నందు స్కూల్ ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చిన విద్యార్థినులకు బహుమతి ప్రధానం చేశారు మును ముందు పేద విద్యార్థినులకు ఎలాంటి సహాయ సహకారం కావాల్సిన సహకారం అందిస్తామని తెలియజేయడం జరిగింది స్కూల్ హెచ్ఎం లక్ష్మణ్ రావు హతీరామ్ నాయక్ కి కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, ప్రజలు పాల్గొన్నారులి

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

ప్రముఖులు, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ జిల్లా ప్రతినిధి, మే 25 (ప్రజాజ్యోతి) : తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2న జరుపుకొనే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై అధికారులు సంయుక్తంగా పనిచేయాల్సిందిగా సూచించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణలో భాగంగా కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, చెత్తాచెదారం లేకుండా పిచ్చి మొక్కలను తొలగించాలని, వివిధ శాఖల తరపున స్టాల్స్ లను ఏర్పాటు చేయాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని, జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీఓ, డీపీఆర్ఓ కలిసి తయారు చేయాలని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా జరిగే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు తగు ఏర్పాట్లను ముందస్తు జాగ్రత్తలతో నిర్వహించాలని స్పష్టం చేశారు. అగ్నిమాపక ఇంజన్ లను సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని, అమరవీరుల స్థూపం, స్టేజ్, పూలమొక్కల ఏర్పాటు, అలాగే వాటి అలంకరణ, తివాచీలను, బ్యారికేడ్ లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు, గౌరవ వందనం, పోలీసు బ్యాండ్ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లా, మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పని చేస్తూ అన్ని విభాగాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రధానంగా ప్రోటోకాల్ ఏర్పాట్లు, అవసరమైన వసతులు, ఆహ్వానాలు, స్పీచ్ కాపీలు ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. విద్య, మహిళా సంక్షేమం, యువజన, క్రీడల శాఖలు బహుమతుల ప్రదానం, ఉద్యోగ మేళా నిర్వహణకు సంబంధించిన నియామక ఉత్తర్వులు, అలాగే జిల్లాలో 1000 ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలను సిద్ధంగా ఉంచాలని, స్వయం సహాయక సంఘాల మహిళలకు ఎరువుల దుకాణాల కేటాయింపుకు సంబంధించి వర్చువల్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సన్నాహక సమావేశంలో జనగామ ఆర్డీఓ గోపీరాం, కలెక్టరేట్ ఏవో రవి కిరణ్, మునిసిపల్ కమిషనర్ లు, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి



జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జనగామ జిల్లా ప్రతినిధి, మే 25 (ప్రజాజ్యోతి) : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోం తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాటి ప్రజావాణిలో 550 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సీఈవో రంగా రావు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వినిపించిన విజ్ఞప్తి దివ్యాంగుడి జీవితానికి ఆసరాగా మోటరైజ్డ్ స్కూటీ



జనగామ జిల్లా ప్రతినిధి, మే 25 (ప్రజాజ్యోతి) : ప్రజావాణిలో చేసిన ఒక వినతి జిల్లా యంత్రాంగం స్పందన చివరకు ఓ దివ్యాంగుడి జీవితంలో కొత్త వెలుగు నింపింది. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో దివ్యాంగుడైన కంకల రాజ మల్లయ్యకు ప్రభుత్వం తరపున ఉచితంగా మూడు చక్రాల మోటరైజ్డ్ స్కూటీని అందజేశారు. జిల్లా కేంద్రంలోని సాయినగర్ కు చెందిన కంకల రాజమల్లయ్య నడవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనోపాధి, రోజువారీ ప్రయాణ అవసరాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చారు. తన పరిస్థితిని వివరిస్తూ గతంలో కూడా ప్రజావాణి కార్యక్రమంలో వాహనం మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. ఈ ప్రజావాణిలో వచ్చిన ఈ అర్జీని అధికారులు పరిశీలించి, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజమల్లయ్యకు మూడు చక్రాల మోటరైజ్డ్ స్కూటీని మంజూరు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ కలెక్టరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో రాజమల్లయ్యకు స్కూటీని అందజేశారు. వాహనం తాళాలు అందుకున్న రాజమల్లయ్య ఆనందం వ్యక్తం చేస్తూ, ఇప్పటి వరకు ప్రయాణం కోసం ఇతరులపై ఆధారపడాల్సి వచ్చేదని, ఇకపై తన పనులు తాను చేసుకునే అవకాశం లభించిందని తెలిపారు. తన సమస్యను గుర్తించి స్పందించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం అందించడమే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసాన్ని బలోపేతం చేస్తోంది.

# భార్యను ఆత్మహత్యకు ప్రేరేపించిన భర్త అరెస్ట్

... కురవి పోలీసులు అదుపులోకి తీసుకుని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

... కురవి ఎస్సై బి. సతీష్..

**కురవి,మే, 25,(ప్రజాజ్యోతి),** భార్యను వేధించి ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులో నిందితుడిని కురవి పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. కురవి ఎస్సై బి. సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా కురవి గ్రామంలోని చెంచు కాలనీకి చెందిన గుజ్జుల మధు (21) తన భార్య గుజ్జుల రమణ (20)ను వేధిస్తూ ఆత్మహత్యకు ప్రేరేపించినట్లు ఫిర్యాదు నమోదైంది. ఈ ఘటనపై పోలీసులు మే 14, 2026న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు గుజ్జుల మధును సోమవారం అదుపులోకి తీసుకుని, అనంతరం కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కురవి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బి. సతీష్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

# నూతన మండల సమైక్య భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన

ఎంపీడీఓ వేణుమాధవ్

సర్పంచ్ పారిజాత సురేష్

ఉపసర్పంచ్ అనపురం వినోద్



**పెదవంగర, మే 25:**ప్రజా పాలన ప్రగతి 99రోజుల ప్రణాళిక లో భాగంగా పెదవంగర మండల కేంద్రం లో నూతన మండల సమైక్య భవన నిర్మాణానికి సోమవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (పీూణూ) వేణుమాధవ్, స్థానిక గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్, మరియు ఉప సర్పంచ్ వినోద్ హాజరై పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళా సంఘాల బలోపేతానికి మరియు వారి కార్యకలాపాల నిర్వహణకు ఈ నూతన భవనం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సిబ్బంది, కాంగ్రెస్ కార్యకర్తలు,స్థానిక ప్రజలు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నెల రోజులైనా కాంటాలు పెట్టే దిక్కులేదు.

గన్నీ బస్తాలు,లేక లారీల రాక రైతుల ఇబ్బందులు

బీఆర్ ఎస్ నేత ఇదూరి ఐలయ్య ఆధ్వర్యంలో నిరసన



**ప్రజా జ్యోతి, పెద్దవంగర మే 25:** కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్లే నెలలు గడుస్తున్నా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోతోందని బీఆర్ఎస్ మండల నాయకులు విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని పలు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో కలిసి వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ.. ఐకేపీ కొనుగోలు కేంద్రాల వద్ద ఎర్రటి ఎండలో రైతులు ఆగమవుతున్నా, ధాన్యం తీసుకొచ్చి నెల రోజులైనా కాంటాలు పెట్టే నాథుడే లేరని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటా పెట్టేందుకు గన్నీ బస్తాలు లేవని, ఒకవేళ తూకం వేసినా మిల్లులకు తరలించేందుకు లారీలు రావడం లేదని ఐలయ్య ఆరోపించారు. దీనికితోడు తరుగు పేరిట, రవాణా ఖర్చుల నెపంతో అన్నదాతలను నిలువు దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఇలాంటి ఇబ్బందులు ఉండేవి కావని గుర్తుచేశారు. ఎర్రటి ఎండలో రైతులు పడిగాపులు కాస్తూ సహనం కోల్పోయి రోడ్లెక్కుతున్నా.. స్థానిక ఎమ్మెల్యే ఏ ఒక్క సెంటర్‌ను సందర్శించకపోవడం విచారకరమన్నారు. తక్షణమే ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సంజయ్, ఉపాధ్యక్షుడు వెంకన్న, నాయకులు సుధీర్, హరీష్, పటేల్ నాయక్, రాంమూర్తి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తెల్లబండ తండాలో గుడుంబా దాడులు.. చిలుకోడు పాత ఇనుము షాప్‌లో స్వాధీనం సామగ్రి..?

పోలీసుల వ్యవహార శైలిపై స్థానికుల్లో అనుమానాలు

నిబంధనల ప్రకారం ధ్వంసం చేయాల్సిన డ్రమ్ములు అమ్మకానికి రావడం కలకలం.



**డోర్నకల్ మే 25 ప్రజా జ్యోతి:–** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం తెల్లబండ తండాలో సోమవారం పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గుడుంబా తయారీకి ఉపయోగించే ప్లాస్టిక్ డ్రమ్ములు, బిందెలు, పైపులు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అయితే దాడులు జరిగిన కొద్ది గంటల్లోనే ఆ సామగ్రి చిలుకోడు గ్రామంలోని ఓ పాత ఇనుము షాప్‌లో కనిపించడం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

సాధారణంగా గుడుంబా తయారీలో ఉపయోగించే సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్న తర్వాత సంబంధిత అధికారుల సమక్షంలో ధ్వంసం చేయాలి. ఇందుకు సంబంధించిన పంచనామా, రికార్డులు నిర్వహించడం కూడా నిబంధనల్లో భాగం. కానీ ఈ ఘటనలో స్వాధీనం చేసిన డ్రమ్ములు, బిందెలు నేరుగా పాత ఇనుము దుకాణానికి చేరుకోవడంతో పోలీసుల వ్యవహార శైలిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "స్వాధీనం చేసిన సామగ్రి పోలీస్ స్టేషన్‌కు కాకుండా పాత ఇనుము షాపుకు ఎలా వెళ్లింది..? వాటిని ధ్వంసం చేయకుండా విక్రయించడానికి కారణమేంటి..?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చట్ట ప్రక్రియను పూర్తిగా పాటించకుండా వ్యవహరించడం సరైంది కాదని అభిప్రాయపడుతున్నారు. కొంతమంది స్థానికులు మాట్లాడుతూ, అక్రమ మద్యం నిర్మూలనలో పోలీసులు కఠినంగా వ్యవహరించడం మంచిదేనని, అయితే స్వాధీనం చేసిన వస్తువుల విషయంలో కూడా పూర్తి పారదర్శకత ఉండాలని కోరుతున్నారు. నిబంధనల ప్రకారం వ్యవహరించకపోతే పోలీస్ శాఖపై ప్రజల్లో అనుమానాలు పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు పూర్తి వివరాలు సేకరించి, స్వాధీనం చేసిన సామగ్రి నిర్వహణలో ఏవైనా లోపాలు జరిగాయా అనే అంశంపై విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చట్టాన్ని అమలు చేసే ప్రతి వ్యవస్థ ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా పారదర్శకంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

# అంబేద్కర్ భవనంలో నూతన బోరు ఏర్పాటు..



**కురవి,మే,25,(ప్రజాజ్యోతి),** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సోమవారం నూతనంగా బోరు వేయించడం జరిగింది. గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు తీరేలా ఈ బోరు ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కురవి గ్రామ ప్రముఖులు మాజీ సర్పంచ్ నూతక్కి నర్సింహా రావు, ఐజేయు జిల్లా అధ్యక్షులు సి.హెచ్. శ్రీనివాస్, అంబేద్కర్ అవార్డు గ్రహీత దైద భద్రయ్య, జ్యోతిబాయ్ పూలే అవార్డు గ్రహీత కిన్నెరా మల్లయ్య, సర్పంచ్ లక్ష్మి రాజునాయక్, వార్డు సభ్యులు ప్రమోద్ నాయక్, వీరభద్రం, వీరన్న నాయకులు అవిరే మోహన్ రావు, తుకారం నాయక్, వీరన్న, జర్నలిస్ట్ బాలగాని నవీన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం మరింత మెరుగుపడేలా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందించారు.

# నకిలీ విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు..



**కురవి,మే,25,(ప్రజాజ్యోతి),** వానాకాలం సాగు సమాయత్తంలో భాగంగా కురవి రైతు వేదికలో సోమవారం మండలంలోని విత్తన డీలర్లతో పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విత్తన డీలర్లు విధిగా స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, స్టాక్ బోర్డులు నిర్వహించాలని సూచించారు. విత్తన చట్టం–1966 నిబంధనల మేరకు వ్యవహరించాలని, నిషేధిత బీటీ–3 పత్తి విత్తనాల అమ్మకాలు పూర్తిగా నిలిపివేయాలని హెచ్చరించారు. రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, నకిలీ విత్తనాల విక్రయాలను పూర్తిగా అరికట్టాలని తెలిపారు. రైతుల నమ్మకాన్ని కాపాడుతూ సరైన బిల్లులు, లేబుళ్లతో నాణ్యమైన విత్తనాలను విక్రయించడం ద్వారా మంచి దిగుబడులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి. సతీష్, ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి రఘుపతి, విత్తన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి..

ఇద్దరిపై కేసు నమోదు.

గుడుంబా తయారు చేసిన, అమ్మిన చట్టరీత్యా చర్యలు.

లిఎస్సై చిర్ర రమేష్ బాబు.





**నెల్లికుదురు, మే 25,(ప్రజా జ్యోతి):** గుడుం బా స్టావరాలపై మెరు పు దాడి చేసి ధ్వంశం చేసిన సంఘటన సోమవారం నెల్లికు దురు మండలం కాశ్య తండా గ్రామ శివారు ధర్మ తండాలో నెలకొన్నది.ఎస్సై రమేష్ బాబు తన సిబ్బంది తో కలిసి ధర్మతండా లో గుడుం బా స్థావరాల పై పోలీ సులు మెరుపు దాడు? లు నిర్వహించి 20 వేల రూపాయల విలువ చేసే 50 లీటర్ల గుడుం బా స్వాధీనం?0 వేల రూపాయల విలు వ చేసే 1000 లీటర్ల పానకం ధ్వంసం చేసి ? ఇద్దరి వ్యక్తుల పై కేసు నమోదు చేశారు. కాశ్య తండా గ్రామ పంచా యతీ శివారు, ధర్మ తండాలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్నారనే విశ్వస నీయ సమాచారంతో నెల్లికుదురు ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రత్యేక దాడు లు నిర్వ హించి నట్లు వెల్లడించారు. ఈదా డుల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన సుమారు 50 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోగా, గుడుంబా తయారీ కోసం నిల్వ ఉంచిన 1,000 లీటర్ల పాన కాన్ని గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు.ధర్మ తండాకు చెందిన బానోత్ నరేష్, బానోత్ సురేష్, అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ బాబు వెల్ల డించారు.ఈ సంద ర్భంగా ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ,ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలిగించే గుడుం బాతయారీ, రవాణా, విక్రయాలపై జిల్లాలో ప్రత్యేక నిఘా కొన సాగుతోందని, ఇటు వంటి అక్రమ కార్యక లాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.గ్రామాల్లో ఎక్కడైనా గుడుంబా తయారీ లేదా విక్ర యాలు జరుగు తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియ జేయాలని ప్రజలను కోరారు.జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశా నుసారం నెల్లికుదురు పోలీసులు చేపడు తున్న గుడుంబా నిర్మూలన చర్యలు నిరంతరం కొనసా గుతాయని స్పష్టం చేశారు.

# ్వన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే...



**కురవి,మే,25, (ప్రజాజ్యోతి ),** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి వారోత్సవాల సందర్భంగా కురవి గ్రామపంచాయతీ రైతు వేదిక ప్రాంగణం పక్కన గ్రామ మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావడానికి ఇలాంటి సంఘ భవనాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కురవి ఏపీఎం దుర్గారావు, సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, సర్పంచ్ లక్ష్మి రాజునాయక్, ఉపసర్పంచ్ ఎర్ర నాగేశ్వరావు, ఆలయం చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి, మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం, సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి, అవిరే మోహన్ రావు, చిన్నం గణేష్, ఎంపిడిఓ వీరబాబు, తహసీల్దార్ విజయ, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, ఎంఎస్ ఓబీలు, వివోఏలు, మహిళా సమాఖ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం,

### "రైతు గోస - బీజేపీ భరోసా" యాత్రలో ఎన్. రాంచందర్ రావు ఫైర్.

**హైద్రాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర ఆలస్యం, కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించేం దుకు భారతీయ జనతా పార్టీ చేపట్టిన "రైతు గోస - బీజేపీ భరోసా" యాత్ర నేడు పరిగిలో కొనసాగింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం పరిగి వ్యవసాయ కొనుగోలు కేంద్రాన్ని (కులకచర్ల కేంద్రం) స్వయంగా సందర్శించింది. అక్కడ ఉన్న రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను, ఆవేదనను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించిన అనంతరం ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ఎక్కడెక్కడ రైతులు ఇబ్బందులు పడుతున్నారో, ఎక్కడైతే కొనుగోళ్లు సజావుగా జరగడం లేదో ఆయా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నాం. రెండు నెలల క్రితమే మా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, వ్యవసాయ శాఖ మంత్రిని కలిశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, మౌలిక వసతులు కల్పించి, కొనుగోళ్లు సకాలంలో జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రాష్ట్రంలోని దాదాపు ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. రైతులు గత 10-15 రోజులుగా లారీలు ఎప్పుడు వస్తాయో, తమ ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారోనని కళ్లల్లో ఒత్తులు వేసుకుని వేచిచూస్తున్నారు. కేంద్రాల్లో టార్పాలిన్లు, గోనెసంచులు లేక, లారీలు రాక, తూకాలు సకాలంలో కాక రైతాంగం తీవ్ర అల్లాడిపోతోంది. మొదట బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి జిల్లాలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితులను తెలుసుకుని రైతులకు భరోసా కల్పించడం జరిగింది. అదే ఉద్దేశంతో ఇవాళ 'రైతు గోస - బీజేపీ భరోసా' యాత్రలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర సీనియర్ నాయకుల బృందమంతా సందర్శించాం. అయితే బీజేపీ బృందం పర్యటిస్తుందనే సమాచారంతో నిన్న రాత్రికి రాత్రే ప్రభుత్వ యంత్రాంగం ఇక్కడి రైతులను బెదిరించి, సంచులను నింపి, ఎట్లా పడితే అట్లా మిల్లర్ల వద్దకు తరలించింది. ఇంకా పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరపకుండానే, అధికారులు ధాన్యం కొనుగోలు చేసేశామంటూ అబద్ధాలు చెప్పడం దారుణం. ఈ రోజు తెల్లవారుజామున 4 గంటలకే ట్రాక్టర్లలో గోనె సంచులు తీసుకొచ్చి రైతుల ధాన్యాన్ని నింపి మిల్లర్లకు తరలించామని రైతులే స్వయంగా మాకు చెబుతున్నారు. కేవలం బీజేపీ నాయకుల బృందం వస్తోందనే భయంతోనే.. ప్రభుత్వ యంత్రాంగం కళ్లుగప్పేలా కొనుగోలు ప్రక్రియ జరుగుతున్నట్లుగా ఇక్కడ డ్రామాలు ఆడుతోంది. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరవాలి. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా, తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం ధాన్యానికి మౌలిక వసతులు కల్పించి, వేగంగా కొనుగోళ్లు జరపాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

## మెట్రోకు రీ ఫైనాన్స్

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చేలా కీలక ఒప్పందం కుదిరింది. రూ.13,600 కోట్ల రుణాలను రీఫైనాన్స్ చేయడానికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎఖీఈఅ) ముందుకు వచ్చింది. ఈ మేరకు ఢిల్లీలో ఇరు సంస్థల ఉన్నతాధికారులు అధికారికంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఐఆర్ఎఫ్సీ సీఎండీ మనోజ్‌కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సమక్షంలో ఈ డీల్ ఖరారైంది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం రాబోయే 20 ఏళ్ల కాలపరిమితితో, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ రుణాన్ని చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. దీనివల్ల హైదరాబాద్ మెట్రోపై ఉన్న తక్షణ ఆర్థిక భారం తగ్గనుంది. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు కీలక విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులో 100 శాతం యాజమాన్య వాటా పూర్తిగా ప్రభుత్వానికే బదిలీ అయినట్లు స్పష్టం చేశారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. దేశ ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ నగరం కీలక ఇంజిన్‌లా మారుతోందని సీఎస్ పేర్కొన్నారు. మెట్రో రైలు కనెక్టివిటీని మరింత విస్తరించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలావరకు తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రీఫైనాన్స్ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ఐఆర్ఎఫ్సీ, ఎల్అండ్‌టీ, హెచ్ఎంఆర్ఎల్ బృందాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జనగామ పోలీసుల ఆధ్వర్యంలో నకాబంది కార్యక్రమం నిర్వహణ



ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ చట్టాలను గౌరవించాలి జనగామ జిల్లా ప్రతినిధి, మే 25 (ప్రజాజ్యోతి) : వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, సోమవారం జనగామ చౌరస్తాలో జనగామ డీసీపీ రాజా మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో, సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొని నకాబంది కార్యక్రమం నిర్వహించారు. నకాబంది సందర్భంగా వాహనాలపై విస్తృతంగా తనిఖీలు చేపట్టి, అనుమానాస్పద వ్యక్తులు, పత్రాలు లేని వాహనాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అక్రమ రవాణా నియంత్రణ, నిషేధిత వస్తువుల గుర్తింపు, మరియు శాంతి భద్రతల పరిరక్షణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చట్టాలను గౌరవించాలని పోలీసులు సూచించారు.

## మహిళా సంఘ భవన్ భూమి పూజ కార్యక్రమం

గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం : సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్



**కొడకండ్ల, మే 25 (ప్రజాజ్యోతి) :** రామవరం గ్రామంలో గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మహిళా సంఘ భవన్ కోసం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు మచ్చ భూపాల్, మాజీ వార్డు సభ్యుడు బాల్నే మహేందర్, తోట మురళి, మహిళా సంఘాల నాయకులు, ఫీల్డ్ అధికారి మహేందర్, గ్రామ అధ్యక్షుడు పెంతల సురేందర్ రెడ్డి, ఎడెల్లి సోమశేఖర్, గిరగాని శ్రీనివాస్, మందుల మహేందర్, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దొంగతనాలపై ప్రజలకు సర్పంచ్ అవగాహన



స్థానిక ఎస్సై సూచనతో కరపత్రాలు పంపిణీ

**ఖానాపురం/మే 25(ప్రజా జ్యోతి) ఖానాపురం** మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ దొంగతనాలపై ప్రజలను అవగాహన పరుస్తున్నారు. స్థానిక ఎస్సై రామ్మోహన్ సూచనతో సామాజిక బాధ్యతగా కరపత్రాలను పంపిణీ చేస్తూ, దొంగతనాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియపరుస్తూ అప్రమత్త చర్యలు చేపడుతున్నారు.

## మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లను సాఫీగా కొనసాగించాలి

కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్నను వెంటనే మిల్లులకు తరలించాలి
కొనగోళ్ల వివరాలను ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలి
జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 25 (ప్రజాజ్యోతి) :** మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లను సాఫీగా కొనసాగించాలని, కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్నను వెంటనే మిల్లులకు తరలించాలని, కొనుగోళ్ల వివరాలను ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 1423870 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, అందులో ఇప్పటికే 1348995 క్వింటాళ్లను మిల్లులకు తరలించడం జరిగిందని, 20963 మంది రైతుల ఖాతాల్లోకి రూ. 340 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. 1132481 క్వింటాళు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేయడం జరిగిందని, మొత్తం 572 మంది హమాలీలు ఉన్నారన్నారు. అలాగే ఇప్పటివరకు మిల్లుల వద్ద 143 లారీలు ఆగి ఉన్నాయని, త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో కొనసాగుతున్న మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి మిల్లు, కేంద్రం వారీగా కొనుగోలు వివరాలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు, అలాగే మిల్లుల వద్ద ఎంత అన్లోడింగ్ పెండింగ్ ఉంది అని క్షుణ్ణంగా సమీక్షించారు. అదనపు గోదాములను ఏర్పాటు చేసి, త్వరితగతిన ధాన్యం బస్తాల దిగుమతి అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువస్తున్న మొక్కజొన్న, వరి ధాన్యాన్ని ఆలస్యం లేకుండా తూకం వేసి, త్వరగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన ఓపీఎంఎస్ నమోదును ఎప్పటికప్పుడు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరు పట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, పర్యవేక్షించాలన్నారు. అదే విధంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించే ఎరువుల దుకాణాల కేటాయింపుకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకొని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, త్వరగా విత్తన ఉత్పత్తుల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్డీవో భాస్కర్, మార్క్‌ఫెడ్ డీఎం చంద్రశేఖర్, డీఎంఓ రామకృష్ణ, అదనపు డీఆర్డీవో నూరుద్దీన్, పౌరసరఫరాల సంస్థ డీఎం హతిరామ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రామకృష్ణ, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోనీ, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్కరాజుపల్లిలో మహిళా సంఘం, అంగన్‌వాడీ భవనాలకు భూమిపూజ



**తరిగొప్పుల మే 25 ప్రజాజ్యోతి :** అక్కరాజుపల్లి గ్రామంలో మహిళా సంఘం భవనం మరియు అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మంచినీళ్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు, మహిళా సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షలు చొప్పున మొత్తం రూ.20 లక్షలు ఈజీఎస్ ఫండ్ ద్వారా మంజూరు కావడం జరిగిందని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మహిళలు, చిన్నారులకు ఉపయోగపడే విధంగా ఈ భవనాలను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.
గ్రామ అభివృద్ధే మా లక్ష్యం. మహిళలు, చిన్నారులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం" అని సర్పంచ్ మంచినీళ్ల రాజు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉపా గ్రామ మాజి సర్పంచ్ ఉపాసర్పంచ్ ఎంపీటీసీ లు వార్డ్ సభ్యులు గ్రామ ఆయా పార్టీల సినియర్ నాయకులు ప్రజలు, మహిళా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇదేనా ప్రజా పాలన హరీష్ ఫైర్



**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ వైద్య సేవలు కుప్పకూలాయని మాజీ మంత్రి హరీష్ రావు ట్విట్టర్ వేదికగా ఆరోపించారు. తాండూరులో అంబులెన్స్ రాక రైల్వే ప్లాట్‌ఫారమ్‌పై మహిళ ప్రసవించడం, భద్రాచలంలో వాహనం లేక మృతదేహాన్ని భుజాలపై మోసుకెళ్లడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో పేదల కోసం తెచ్చిన 108 అంబులెన్స్, పరమపద వాహనాలను నిర్వీర్యం చేశారని మండిపడుతూ.. ప్రజలు కోరుకున్న ప్రజా పాలన ఇదేనా అని ప్రశ్నించారు. తక్షణమే అత్యవసర సేవలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న ప్రజా పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సంరక్షణ వ్యవస్థ తీవ్రంగా అస్తవ్యస్తమైందని పేద ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తాండూరు మరియు భద్రాచలం ప్రాంతాల్లో చోటుచేసుకున్న రెండు వేర్వేరు హృదయవిదారక సంఘటనలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ మేరకు ఆయన చేసిన ట్వీట్ చేశారు.'వికారాబాద్ జిల్లా తాండూరులో ఒక నిరుపేద గర్భిణీ స్త్రీ ప్రసవ వేదనతో తల్లడిల్లుతూ అత్యవసర సహాయం కోసం 108 అంబులెన్స్ సేవలకు పలుమార్లు ఫోన్ చేసింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా అంబులెన్స్ సకాలంలో స్పందించకపోవడంతో విధిలేక ఆమె రైల్వే ప్లాట్‌ఫారమ్‌పైనే బిడ్డకు జన్మనివ్వాల్సి వచ్చింది. ఒక గర్భిణీకి కనీస వైద్య రవాణా సదుపాయం కల్పించలేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్ట' అని హరీష్ రావు దుయ్యబట్టారు. అలాగే భద్రాచలంలో జరిగిన మరో సంఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఒక నిరుపేద కుటుంబంలో వ్యక్తి మరణిస్తే మృతదేహాన్ని గౌరవప్రదంగా స్వగ్రామానికి తరలించేందుకు భద్రాచలం ఏరియా ఆసుపత్రి యాజమాన్యం కనీసం ఒక ఉచిత అంబులెన్స్ కూడా సమకూర్చలేదన్నారు. దీనితో ఆ పేద కుటుంబ సభ్యులు తమ బంధువు శవాన్ని భుజాలపైనే మోసుకుంటూ వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రతికున్నప్పుడు ప్రాణాలు కాపాడటానికి అంబులెన్స్‌లు లేవు.. చనిపోయాక కనీస మానవీయ గౌరవంతో తీసుకెళ్లడానికి వాహనాలు లేవని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పేద, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు 108 అత్యవసర సేవల వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు మృతదేహాలను ఉచితంగా తరలించేందుకు పరమపద వాహన సేవలను ప్రవేశపెట్టామని హరీష్ రావు గుర్తుచేశారు. నాడు పేదల పాలిట రక్షణ కవచాలుగా ఉన్న ఈ ఉచిత సేవలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిర్వీర్యం చేసిందని ఆయన ప్రశ్నించారు. ఇవి కేవలం పరిపాలనాపరమైన సాధారణ లోపాలు మాత్రమే కావని.. అత్యవసర పరిస్థితులు, అనారోగ్యం, ప్రసవాలు, మరణాల సమయంలో పూర్తిగా ప్రభుత్వ వైద్యంపైనే ఆధారపడే నిరుపేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇవి నిలువెత్తు సాక్ష్యాలని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి, తక్షణమే అత్యవసర ఆరోగ్య సేవలను పునరుద్ధరించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. అన్ని జిల్లాల్లో 108 అంబులెన్స్‌లు, శవవాహన సేవలు నిరంతరాయంగా, సక్రమంగా పనిచేసేలా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘోర పరిణామాలకు కారణమైన అధికారులను, వ్యవస్థలను జవాబుదారీలను చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలకు జీవితంలోనూ, అత్యవసర సమయాల్లోనూ, ఆఖరికి మరణంలోనూ కనీస మానవీయ గౌరవాన్ని పొందే హక్కు ఉందని దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని ఆయన తన ట్వీట్‌లో స్పష్టం చేశారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-14-38, Yadavanagar, Hanmakonda, Warangal District-506001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35559 Ph.No. 9440231967